# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ) బుధవారం31 జులై 2024 పేజీలు : 12

Digital Edition










# రైతు రుణమాఫీ దేశచరిత్రలోనే రికార్డు

## తెలంగాణ రైతుల పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్న సీఎం

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**

స్వతంత్ర భారత చరిత్రలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం తలపెట్టలేనంత పెద్ద మొత్తంలో రైతులకు రుణమాఫీ చేస్తూ తెలంగాణ ప్రజాప్రభుత్వం రికార్డు నెలకొల్పిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తొలి విడతలో రూ. 1లక్షలోపు రుణాలు మాఫీ, రెండో విడతలో రూ. 1.50లక్షల లోపు రుణాల మాఫీ కింద 12 రోజుల వ్యవధిలోనే లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 12,224 కోట్లను జమ చేశామని ముఖ్యమంత్రి ప్రకటించారు. శాసనసభ ప్రాంగణంలో మంగళవారం రెండో విడత రుణమాఫీకి సంబంధించిన చెక్కును రైతుల చేతికి ముఖ్యమంత్రి గారు అందజేశారు. ఈరోజు మధ్యాహ్నం 12 గంటల నుంచే రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ నిధులు జమ అయ్యే ప్రక్రియ ప్రారంభమైంది. మాట ఇచ్చిన విధంగా ఆగస్టులోనే మూడో విడత చేపట్టి మొత్తం రూ. 31వేల కోట్ల రుణమాఫీ ప్రక్రియను పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రం కూడా ఇంత స్వల్ప వ్యవధిలో ఇంత పెద్ద మొత్తంలో రైతులకు రుణమాఫీ చేయలేదని, ఆ ఘనత తెలంగాణ ప్రజాప్రభుత్వానికే దక్కడం గర్వంగా ఉందని సీఎం అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియను రాజకీయ ప్రయోజనాల దృష్టితో చూడబోదని, అన్నదాతలు బాగుండాలన్నదే తమ విధానమని ముఖ్యమంత్రి గారు





చెప్పారు. నాటి నెహ్రూ గారి కాలం నుంచీ నేటి రాహుల్ గాంధీ తరం వరకు కాంగ్రెస్ పార్టీ చరిత్రపొడవునా రైతు పక్షపాతిగానే కొనసాగుతోందని సీఎం గుర్తుచేశారు. తెలంగాణలో గత ప్రభుత్వం పదేండ్లలో పట్టుమని లక్ష రూపాయాల రుణమాఫీ కూడా సజావుగా చేయలేకపోయిందని, గత పాలకులు రాష్ట్రంపై మోపిన అప్పుల భారాన్ని నిభాయిస్తూనే కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రూ. 2లక్షల రుణమాఫీని అమలు చేస్తున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. రైతు రుణమాఫీ కోసం 12 రోజుల్లోనే రూ. 12వేల కోట్లు సమకూర్చిన ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గారికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జులై 18న మొదటి విడతలో 11,34,412 మంది రైతుల ఖాతాల్లో రూ. 6034.96 కోట్లు జమకాగా, నేడు (జులై 30న) రెండవ విడతలో 6,40,223 మంది రైతుల ఖాతాల్లో రూ. 6190.01 కోట్లు జమ అవుతున్నాయి. ఆగస్టు పూర్తయ్యేలోపే చివరిదైన మూడవ విడతలో 17,75,235 మంది రైతుల ఖాతాల్లో రూ. 12224.98 కోట్లు జమ చేయడంతో రూ. 2లక్షల రుణమాఫీ ప్రక్రియ పూర్తికానుంది. కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, దామోదర రాజనర్సింహ , కొమటిరెడ్డి వెంకటరెడ్డి , కొండా సురేఖ , జూపల్లి కృష్ణారావు , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , సీతక్క , పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## గులాబీ నేతలు చేస్తున్న ప్రచారమే..


ప్రజా గొంతుక న్యూస్ డెస్క్



ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ వైపు వెళ్లడం లేదని.. అదంతా గులాబీ నేతలు చేసుకుంటున్నా ప్రచారమేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఎక్కడికి పోరని తేల్చిచెప్పారు. మంగళవారం నాడు అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. పాత పరిచయం కాబట్టి కలసి ఉంటారని అన్నారు. తమ దగ్గరకి వచ్చిన నేతలు ఎవరు ఇబ్బంది కలగకుండా ఉంటారని చెప్పారు. తమ దగ్గర ప్రేమ రాజకీయాలు ఉంటాయని అన్నారు. ఎవరు ఎక్కడికి పోరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణలో విద్యుత్ విచారణ కమిషన్ కొత్త చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



తెలంగాణలో విద్యుత్ విచారణ కమిషన్ కొత్త చైర్మన్ గా జస్టిస్ మదన్ బీమ్ రావు లోకూర్ ను నియమించారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో ఆయన హైకోర్టు సీజేగా పనిచేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కూడా పనిచేశారు. కాగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త ఛైర్మన్ ను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఇంతకు ముందు కమిషన్ ఛైర్మన్ గా పనిచేసిన జస్టిస్ నరసింహారెడ్డి మీడియాలో ముందుగానే విచారణ వివరాలను వెల్లడించడంతో సుప్రీంకోర్టు తప్పపట్టింది.. దీంతో ఆయన కమిటీ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు.. తాజాగా ఆయన స్థానంలో జస్టిస్ మదన్ భీమ్ రావు ను నియమించారు..

## మనుబాకర్- సరబీజోత్ లకు ముఖ్యమంత్రి లు అభినందనలు

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**




పారిస్ ఒలింపిక్స్ లో షూటర్ మను బాకర్ నేడు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్ డ్ టీమ్ ఈవెంట్ లో సరబ్ జోత్ సింగ్ తో కలిసి మరో కాంస్యం కైవసం చేసుకుంది. తద్వారా 124 ఏళ్ల తర్వాత ఒకే ఒలింపిక్స్ లో రెండు పతకాలు సాధించిన భారత మహిళా క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. దీంతో తెలంగాణ,ఎపి ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబులు ఆమెకు ఎక్స్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు..

భారత్ తరపున మరో పతకం సాధించిన అథ్లెట్స్ మనుబాకర్ %-% సరబీజోత్ లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఆమె సాధించిన విజయం మరెందరికో స్ఫూర్తి ఇస్తుందని అన్నారు. మను బాకర్ సంధించిన షాట్ చారిత్రాత్మకం అని అభినందించారు చంద్రబాబు . 124 ఏళ్ల తర్వాత ఓ భారత క్రీడాకారిణి ఒకే ఒలింపిక్స్ లో రెండు పతకాలు సాధించడం అపురూపం అని కొనియాడారు. ఈ సందర్భంగా మను బాకర్ కు, సరబ్ జోత్ సింగ్ కు హృదయపూర్వకంగా అభినందనలు తెలుపుతున్నానని చంద్రబాబు వెల్లడించారు. భారత షూటర్ల ప్రదర్శన పట్ల గర్విస్తున్నామని తెలిపారు.

## మెగాస్టార్ చిరంజీవి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందన

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**



తెలుగు సినిమా రంగానికి గద్దర్ అవార్డులు ఇస్తామని తాము చేసిన ప్రతిపాదన పట్ల టాలీవుడ్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం తీవ్ర విచారకరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారుతెలుగు సినిమా రంగానికి గద్దర్ అవార్డులు ఇస్తామనితాము చేసిన ప్రతిపాదన పట్ల టాలీవుడ్ నుంచి ఎలాంటిస్పందన రాకపోవడం తీవ్ర విచారకరమని తెలంగాణముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. మంగళవారం (జులై 29) డాక్టర్సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారంప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డిఈ కీలక వ్యాఖ్యలు చేశారు. గద్దర్ అవార్డులపై సినీపరిశ్రమ మౌనంగా ఉండడం విచారకరమన్న రేవంత్ రెడ్డి,దీనిపై సినీ పరిశ్రమ పెద్దల నుంచి ఎలాంటి స్పందనరాకపోవడం చాలా బాధాకరమన్నారు. దీంతో సీఎంవ్యాఖ్యలు టాలీవుడ్ లో చర్చనీయాంశంగా మారాయి. దీనిపై సినీ ప్రముఖులు ఒక్కొక్కరుగా స్పందిస్తున్నారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపైస్పందించారు. గతంలో గద్దర్ అవార్డుల ప్రదానోత్సవానికిమద్దతుగా తాను మాట్లాడిన వీడియోను ట్విట్టర్ లో షేర్చేసిన చిరంజీవి..

## కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెంపు సంక్షేమానికి అసెంబ్లీలో చర్చించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



పాయం కి వినతి పత్రం అందజేసినఐ.ఎఫ్.టి.యు నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెంపు సంక్షేమానికి సంబంధించి శాసన సభ దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పినపాక శాసనసభ్యులు పాయం కి వినతి పత్రం అందజేసినట్లు ఐ ఎఫ్ టి యు అనుబంధం గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ప్రధాన సమస్య వేతన పెంపు, సంక్షేమానికి సంబంధించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి తమకు ఎంతో కొంత మేలు జరుగుతుందని సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని వీరి జీవన స్థితిగతులు ఆర్థిక పరిస్థితి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న పినపాక ఎమ్మెల్యేగా వారికి తెలియనివి కావనీ ఈ నేపధ్యంలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్కమిటీ వేతనాల అమలు చేయాలని తమ వంతు కర్తవ్యం గా అసెంబ్లీ సమావేశాలలో ఈ అంశాన్ని సభలో చర్చకు తేవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం దిశగా ఆలోచన చేయాలని,సింగరేణి సి ఎం.డి ఎన్.బలరాం తో కూడా మాట్లాడాలని కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరిగే అన్ని విధాల ప్రయత్నాలు చేయాలని ఎమ్మెల్యే పాయం ని కోరినట్లు ఆయన తెలిపారు,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## కలువల అంజమ్మ కు నివాళులు అర్పించిన ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు కొలుపుల హరినాథ్

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల పరిధిలో తుక్కాపురం గ్రామంలో గ్రామ మత్స్యశాఖ సొసైటీ సభ్యులు ముదిరాజ్ సంఘం నాయకులు కల్వల నరసయ్య గారి భార్య కలువల అంజమ్మ అనారోగ్యంతో మృతి చెందినది వారి మృతదేహం వద్ద నివాళు లర్పించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ యాదాద్రి జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ మరియు నియోజకవర్గ అధ్యక్షులు చామకూర నారాయణ ముదిరాజ్ మరియు సొసైటీ అధ్యక్షులు కల్వలస త్తయ్య ముదిరాజ్ మేడమైన నరేష్, ముదిరాజ్ కలవల నరసింహ, ముదిరాజ్ యాట సత్తయ్య, ముదిరాజ్ వేదమైన పరుశురాములు, ముదిరాజ్ కాలుగు పరమేష్ ముదిరాజ్ యాట మధు ముదిరాజ్ కల్వల అంజయ్య, ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## శివయ్యకు చిన్న కులపోల్లంటే గిట్టదట..!



ఒక వర్గం వారికే ప్రత్యేక దర్శనాలు జరిపించిన గత ఆలయ చైర్మన్.
త్వరగా నూతన చైర్మన్ నియమించాలని ప్రజల నుంచి డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- శ్రీశైల పుణ్యక్షేత్రానికి ఉత్తర ద్వారాన నల్లమల క్షేత్రంలో కొలువుదీరిన ఉమామహేశ్వర శివయ్యకు చిన్న కొలపోళ్ళు అంటే గిట్టదంటూ కేవలం ఓ వర్గం వారికే ప్రత్యేక దర్శనాలు జరిపిస్తూ గత ఆలయ కమిటీ చైర్మన్ వ్యవహరించేవాడని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ సమయంలో స్థానిక ఎమ్మెల్యే అండదండలతో ఆలయ గత చైర్మన్ సుధాకర్ వ్యవహార శైలి పట్ల ఆలయ అభివృద్ధి కొంటుపడేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. కేవలం తన వర్గం వారికే ప్రత్యేక దర్శనాలు కల్పించి ఇతరులు చిన్న కుల పళ్ళు అంటే తాను దూరం పెట్టేవాడని ఎస్సీ ఎస్టీ బీసీ 20 కులాల భక్తులు మనోవేదనకు గురయ్యేవారు ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో ఇప్పటికైన త్వరగా నూతన ఆలయ చైర్మన్ గా ఎన్నుకొని ఆలయ అభివృద్ధికి దోహదపడాలని ఆ శాఖను భక్తులు వేడుకుంటున్నారు. ఆలయం పరిశుభ్రత, అన్నదానం,ఈవో మీద అనాలోచిత కావాలని ఆలయ ఈవో ని బదలాం చేసుకుంటూ ఉమామహేశ్వర దేవాలయం మీద అసత్య ప్రచారం సరైనది కాదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. దేవాలయము అభివృద్ధి పథంలో నడుచుచున్నది. అన్నదానము గతము కంటే మెరుగుగా నడుపుతున్నది. గత చైర్మన్ సుధాకర్ కాకముందు నుంచే దేవాలయమును అక్కడున్నంటే ఈఓ, ప్రధాన అర్చకులు, సిబ్బందితో కలిసి దేవాలయ అభివృద్ధికి కృషి చేశారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ప్రతి మొక్క తల్లితో సమానంగా చూసుకోవాలి

మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎండి నిరంజన్ వలి
ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)





ఆత్మకూర్ మండల పరిధిలో కొరటికల్, రహీంఖాన్ పేట, ఉప్పలపహాడ్, పోతిరెడ్డిపల్లి గ్రామాలలోవన మహోత్సవ పనులను పరిశీలించి అక్కడ ఉన్న కూలీలకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఎంపీడీవో నిరంజన్ వలి అన్నారు . ఈ సందర్భంగా నిరంజన్ వలి మాట్లాడుతూ చెట్లు లేకపోతే భవిష్యత్తులో దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని ప్రకృతిని పరిరక్షించుకునేందుకు అందరూ ముందుకు రావాలని కోరారు . చెట్లు ఉంటే వర్షాలు పుష్కలంగా కురుస్తాయన్న విషయాన్ని గ్రహిస్తే భవిష్యత్తు తరాలకు మనం మంచి చేసిన వాళ్లమవుతామని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ ఈ విషయం గుర్తు పెట్టుకోవాలని కూలీలకు సూచించారు . చెట్లు లేకపోతే వర్షాలు పడక, పంటలు పండక చాలా దుర్భర పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందని వివరించారు. నాటిన ప్రతి మొక్కను తల్లితో సమానంగా కాపాడుకోవాలని అన్నారు . ప్రకృతిని పరిరక్షించుకునేందుకు అందరూ ముందుకు రావాలని కోరారు .ఈకార్యక్రమంలో ఏపీవో బొడిగె రమేష్ , టి ఏ లు దంతూరి శ్రీశైలం, యాదిరెడ్డి , పంచాయితీ కార్యదర్శులు నరేందర్, శ్రీనివాస్, హరీష్, స్వాతి, ఫీల్డ్ అసిస్టెంట్ లు స్వామి, నర్సిరెడ్డి రాధిక , సుమలత కూలీలు యాదయ్య ,నరసయ్య తదితరులు ఉన్నారు .



## రైతు రుణమాఫీపై హర్షం..



ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ రేవంత్ సర్కార్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం రైతు వేదికలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రెండో విడత రైతు రుణమాఫీ అమలు చేయడం హర్షానియమని జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్.ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో రైతులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కుల్కచర్ల మండల కేంద్రంలో రైతు వేదిక లో రెండో విడత రుణమాఫీ జరిగిందని రైతులు సీట్లు పంచుకొని సంబరాలు జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరీ గోపాల్ నాయక్,మాజీ ఎంపీపీ అంజయ్య గౌడ్, సీనియర్ నాయకులు జోగు వెంకటయ్య,పిరంపల్లి సత్యనారాయణ,స్థానిక మాజీ ఎంపిటిసి ఆనందం,జలీల్ భాయ్,ఎల్లన్న,అయ్యలగారి కృష్ణయ్య,మోత్కూర్ వెంకటేష్,గుండా బాలకృష్ణ,చంద్రయ్య,రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన సుశ్రుత గ్రామీణ వైద్యుల కార్యవర్గ సభ్యులు సుధా గాని లక్ష్మయ్య గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల పరిధిలోని కూరేళ్ల గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు , అనుభవ గ్రామీణ వైద్యులు , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు . ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యతో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక్కటే విన్నపం సార్ నిత్యం మేము గ్రామీణ ప్రాంతాల్లో పేద , ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల కుటుంబ సభ్యులకు అన్ని రోగాలకు మాములు జ్వరం నుంచి ఆపరేషన్ల వరకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో కార్డు పనిచేసే విదంగా సుమారు 20 లక్షల రూపాయల వరకు వాడుకునే విదంగా ఆరోగ్యశ్రీ పథకంలో మమ్ములను చేర్చి ప్రత్యేక హెల్త్ కార్డులను ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని , మంత్రులు దామోదర రాజనర్సింహ ని , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని , ఉత్తమ్ కుమార్ రెడ్డిని , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని విజ్ఞప్తి చేశారు .

## ఉద్యమకారులను అరెస్టు చేయడం బాధాకరం

నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య
యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 30 ప్రజా గొంతుక ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం ఇవ్వడానికి మంగళవారం ఉద్యమకారులు వెళుతున్న సమయంలో అనేకచోట్ల అరెస్టు చేయడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య అన్నారు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గం ఉపాధ్యక్షులు సిరిపంగా గణేష్ లింగయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఒలంపిక్స్ లో భారత్ కు మరో పతకం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



10 మీటర్ల ఎయిర్ పిస్టల్ షూటింగ్ మిక్స్ డబుల్స్ లో మనూ బాకర్ - సరబ్ జోత్ సింగ్ జోడి కాంస్య పతకం సాధించింది.కాగా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన ఒలంపిక్స్ లో ఒకే ఒలంపిక్స్ లో రెండు పతకాలు సాధించిన తొలి భారత క్రీడాకారిణి గా మనూ బాకర్ రికార్డు సృష్టించింది.వ్యక్తిగత విభాగం లో కూడా మనూ బాకర్ కాంస్యం సాధించిన విషయం తెలిసిందే.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలోసందర్భంగా అన్నవితరణ.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబురావు పుట్టినరోజు సందర్భంగా జిల్లా గవర్నర్ పిలుపుమేరకు మండల కేంద్రంలోని స్థానిక వికాసం వికలాంగుల పునరావాస కేంద్రంలోని చిన్నారులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కో-ఆర్డినేటర్ లయన్ మాటేటి శ్రీనివాస్ మాట్లాడుతూ...బాబురావు లయన్స్ క్లబ్ ద్వారా నిరుపేదలకు, బడుగు బలహీన వర్గాలకు తన సొంత డబ్బును ఎన్నోసార్లు విరాళంగా అందజేసి అనేక సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభ్యున్నతికి తోడ్పాటునందిచారని, భవిష్యత్తులో లయనిజంలో వారు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పేద ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ప్రసాదించి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్ జూలూరి అశోక్, పిట్టల వెంకటేశం, పూసాల సాంబమూర్తి, కోడూరి సతీష్ కుమార్, ఆడెపు సదానందం, పల్ల అనిల్ కుమార్, చకిలం వెంకటేశ్వర్లు, నాగమల్ల ప్రశాంత్ కుమార్, కోడూరి వెంకటేశం, ఏనుగు నరేందర్ రెడ్డి, తమ్మనవేని సతీష్ కుమార్, సామాజిక వేత్త తుమ్మ రాజ్ కుమార్, చిన్నారులతో వికాస కేంద్రం బాధ్యులు బండపల్లి శ్రీనివాస్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి రూపంలో చర్ల ముత్యాలమ్మ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కేంద్రంలో వెలిసి ఉన్న గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా బోనాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు.భక్తులందరూ ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి బోనాలు సమర్పించుకొని అమ్మవారి అనుగ్రహం పొందారు అదేవిధంగా అమ్మవారికి శాకంబరీ ఉత్సవం దేవాలయ కమిటీ నిర్వహించడం జరిగింది. అమ్మవారు శాకంబరీ రూపంలో బోనాలు స్వీకరించారు. భక్తులందరూ అమ్మవారికి బోనాలు సమర్పించి శాఖంబరి దేవినీ దర్శనం చేసుకుని భక్తులు అమ్మవారికి కూరగాయలు,శాకంబరీ అలంకార నిమిత్తం సమర్పించుకున్నారని వారికి అమ్మవారు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆలయ కమిటీ అమ్మవారిని కోరుకున్నారు.

# వంశీ అన్న సేవలు చిరస్మరణీయం

అచ్చంపేట్ ప్రజలకు ఆప్తుడు.! ప్రజాసేవలో తనదైన శైలి..! ఆరాధ్యుడుగా మారబోతున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ..! స్వయంగా డాక్టర్ కావటంతో 700లపై చిలుకు ఆపరేషన్లు...! సీఎం రేవంత్ దారిలో తనదైన ముద్ర....! ప్రజా సేవకుడు అనటానికి నిలువెత్తు నిదర్శనం..! యువతకు ఆదర్శం... అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఐఎన్టియుసిఫెడరేషన్ జాతీయ నాయకులు ఎల్కచెను సాయిబాబ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట అత్యంత వెనుక బడిన అనామక జనం, అమాయక ప్రభంజనం అనేలా అక్కడి ప్రజల తీర్పు ఉంటుంది...అనేలా డాక్టర్ వంశీ కృష్ణ కు వారు పట్టం కట్టిన తీరు. అదేవిధంగా ప్రజా సేవలో ఎంత మునిగినా పరిపక్వత ఎంత నేర్పినా అక్కడి ప్రజలు మాత్రం అనామకంలోనే జీవిస్తారు. అత్యంత ఉత్తమమైన తీర్పునిస్తారు అంటున్నారు. ఐఎన్టియుసిఫెడరేషన్ జాతీయ నాయకులు ఎల్కచెను సాయిబాబు ప్రజలు గతంలో ఎమ్మెల్యే వంశీని ఓడించినప్పటికీ తిరిగి అతనికి పట్టంకట్టిన తీరు తీర్పు చూస్తే ఔరా అనిపిస్తుంది. ఎందుకంటే ప్రజా తీర్పును అంచనా వేయగలం కానీ మార్పు చేయలేము.అలాగే ఓడించిన ప్రజలే పట్టం కట్టటం అంటే అది మామూలు విషయం కాదు. అటువంటి ప్రజలకు నేడు వంశీ చేస్తున్న సేవను ఇంకా తక్కువే ఇంకేదో చేయాలి అనే ద్యాసలో ఆయన వెళుతున్న తీరు మామూలుగా ఉండదు.ఒకరోజు ముఖ్యకార్యకర్తల మీటింగ్ జరుగుతున్న క్రమంలో మీరు నన్ను పలకరిస్తే నేను మిమ్మల్ని పట్టించుకోలేదు అనే ఆలోచనే మీకు వద్దు మీరు చేసే ప్రతిపనిని నేను చూస్తూనే ఉంటా..సరియైన నాయకుడు అంటే పనిచేస్తూ వెళ్ళేవాడు...నన్ను గుర్తించట్లేదు అనేవాడు ఎప్పటికి నాయకుడు కాలేడు అని చెప్పాడు. అదేక్రమంలో మా మండల ప్రెసిడెంట్ చందు నాయక్ మండలంలో ఓ కార్యక్రమంలో కొబ్బరికాయ కొట్టెందుకు యంపిపి తో కొట్టించాలని అక్కడి ప్రజలు అంటుంటే లేదు ఐఎన్టియుసి ఫెడరేషన్ మండల ప్రసిడెంట్ చందూతో కొబ్బరికాయ కొట్టండి అన్నారంటే ఆయన కార్యకర్తలను ఎంతలోతుగా పరిశీలిస్తాడో అలోచించాలి.అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గంలో 700ల ఉచిత వివిధ రకాల ఆపరేషన్లు చేయటమంటే మామూలు విషయం కాదు.అక్కడి ప్రజల గుండెల్లో చిరస్తాయిలో నిలిచిపోయేలా తన సేవలు ఉన్నాయంటే అర్థం చేసుకోవాలి. అలాగే సీఎం రేవంత్ రెడ్డి మార్గంలో తనపయనం కూడా అలాగే ఉంటుంది.ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డి ఎయిర్ పోర్ట్ కు వచ్చిన ప్రతి సారి దాదాపుగా తాను ఫ్లైట్ ఎక్కేవరకు తనతో పాటు నేనే ఉండేవాన్ని ఆ సందర్భంలో అనేక అంశాలు చెప్పేవారు. అదే వర్క్ స్టైల్ మన అచ్చంపేట ఎమ్మెల్యేలో నాకు కనిపిస్తుంది.. ఇంకా ఎలా చెప్పినా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముద్ర మాత్రం ప్రజల్లో చిరస్థాయిలో ఉంటుందని మాత్రం చెప్పగలనంటూ సాయిబాబా నాతో పంచుకున్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన పోరెడ్డి మల్లారెడ్డి



లింగాలఘణపురం : మండలం వడ్డిచెర్ల గ్రామానికి చెందిన కొంగరి చిన్న లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం పోరెడ్డి మల్లారెడ్డి వారి పార్థివదేహానికి పూల మాల వేసి నివాళుర్పించారు.అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంగా 3వేల రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కోతి రాములు, మాజీ ఉపసర్పంచ్ చిటుకుల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సానిక భద్రయ్య, యూత్ అధ్యక్షులు కానుగంటి సందీప్, సీనియర్ నాయకులు జోగు పరశురాములు, పసునూరి ఉపేందర్, కానుగంటి కిష్టయ్య, సల్ల సత్యం, కొంగరి స్వామి, దూసరి సోమనసయ్య, ఎస్ డి ఉస్మాన్, కొంగరి యాదనర్సయ్య, జోగు యాదగిరి,కొంగరి నరసింహ, గండి రవి, కడారి సుమంత్,చిలుక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ పారంపర్య వైద్య మహా సంఘం శిక్షణ శిబిరం... ప్రకృతి పరిరక్షణ, జీవ వైవిధ్యమే ధ్యేయంగా ఆహారమే ఔషధంగా సదస్సు ఏర్పాటు

దాదాపు 300 మంది వైద్యుల హాజరు...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి వైద్యుల రాక...
ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఫారంపర్య వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన శిక్షణ శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. సుమారు 300 మంది వైద్యులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్ చంద్రశేఖర రాజు బాలకృష్ణ, సోమశేఖర్ ప్రకృతి పరిరక్షణలో భాగంగా ప్రతి సాంప్రదాయ వైద్యులు కార్యకర్తలుగా కొనసాగాలని, జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలని మాట్లాడారు, మరియు రిటైర్డ్ ప్రొఫెసర్ హరి రామమూర్తి టిడియు బెంగళూరు, అరుముగ పాండ్యన్ తమిళనాడు ఉపన్యాసం చేశారు .పూర్వం నుంచి అనేక ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయ వైద్యులు తమ వైద్య సేవలను ఎంతో మానవతా విలువలతో అరుదైన వనమూలికలతో వైద్యం చేస్తూ సమాజానికి ఎంతో మేలు చేస్తున్నారు. అంతేకాకుండా జీవ వైవిధ్యాన్ని కాపాడే విధంగా మూలికలని, మొక్కల్ని పెంచుతూ, వినియోగిస్తూ ప్రకృతికి కూడా పారంపర్య వైద్యులు ఎంతో మేలు చేస్తున్నట్టు ముఖ్య అతిథులు ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఇంకా ఈ సందర్భంగా స్థానిక సాంప్రదాయ వైద్యుల్ని గుర్తించాలని, వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందాలని, అధికారులు పారంపర్య వైద్య సంఘం తరఫున అధ్యక్షులు యాత్రి మహా రుషి, ప్రధానకార్యదర్శి ఆరూరి బాల నరసయ్య ఉపాధ్యక్షులు శ్రీరామంచి శ్రీనివాస్ శ్రీ ఐత రాజయ్య , కోశాధికారి శ్రీమతి తొవిటి దుర్గారాణి భాను ప్రసాద్, పండిట్ శ్రీనివాస్ శ్రీశైలం నుండి వచ్చిన భవాని స్వామి పత్రికాముఖంగా ప్రభుత్వానికి విన్నవించారు, ఈ శిబిరంలో దాదాపు 100 మొక్కలకు పైగా ప్రదర్శన ద్వారా ఇంకా లైవ్ మొక్కలని కూడా ప్రదర్శించారు వాటి ఔషధ విలువలను ప్రత్యేకంగా వచ్చిన వైద్యులందరికీ ఎంతో శ్రద్ధగా వివరించారు. అంతరించిపోతున్న అరుదైన వనమూలికలను పరిరక్షించాలని మొక్కలు గుర్తింపు కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు మూడు రోజుల శిక్షణ శిబిరంలో రెండవ రోజు అద్భుతంగా కొనసాగుతోంది .అంతా ఉత్సాహంగా అనేక ప్రాంతాల నుంచి వచ్చిన సాంప్రదాయ వైద్యులు తమ అనుభవాలను పంచుకుంటూ ఇతర వైద్యులు చెప్పిన అనుభవాన్ని నేర్చుకుంటూ ఎంతో ఉత్సాహంగా కనిపించారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి పారంపర్య వైద్య మహా సంఘాన్ని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో జరగడం ఆనందంగా ఉంది అని వచ్చిన వైద్యులంతా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం చివరగా ఇంకా ఒక రోజు ఇంతకన్నా రెట్టింపు ఉత్సాహంతో జరపనున్నట్లు నిర్వాహకులు చెప్పారు.

## వచ్చే గ్రామపంచాయతీలు ఎన్నికలలో రఘునాథపాలెం మండలంలోని






అన్ని గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటాం..?
కాంగ్రెస్ యువజన నాయకులు మంగీలాల్ చోహన్
ప్రజా గొంతుక /జులై 30/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

ఖమ్మం నియోజకవర్గం లోని,రఘునాథపాలెం మండలం గుండెకాయ లాంటిది,అసెంబ్లీ ఎలక్షన్ల కంటే పార్లమెంటు ఎలక్షన్లో,కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీరఘునాథపాలెం,మండలంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించినారు. రఘునాథపాలెం మండలంలో 40 గ్రామ,పంచాయతీలు ఉండగా 36 గ్రామపంచాయతీలలోకాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ ప్రజలు,అందరిచారు.మండలం లో అత్యధిక మెజార్టీ పంచాయతీ,రఘునాథపాలెం కాగా రెండవ అత్యధిక మెజార్టీ,బుడిదంపాడు పంగిడి కాంగ్రెస్కు వచ్చినాయి.ఒక్క,4 గ్రామ పంచాయతీలకు కొంచెం కాంగ్రెస్కు మెజార్టీ,తగ్గినది గ్రామ పంచాయతీలు ఎలక్షన్లో వచ్చినాటికిప్రభుత్వ పథకాలు అందరికీ చేరే వేసే విధంగాప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పనిచేసి 40కి 40,పంచాయతీలు కైవసం చేసుకుని మన మంత్రివర్యులు, భట్టివిక్రమార్క. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల.నాగేశ్వర రావు గారికి బహుమతిగా ఇవ్వాలని కాంగ్రెస్యువజన నాయకులు మంగీలాల్ చోహన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం

తమ్మినేని వీరభద్రం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి
యాదాద్రి భువనగిరి జిల్లా జులై 30 ప్రజా గొంతుక ప్రతినిధి





కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో తీరని అన్యాయం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు మంగళవారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంలో పార్టీ జిల్లా ప్లీనరీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు తెలంగాణ నుంచి పార్లమెంటుకు ఎన్నికైన బిజెపి సభ్యులు కనీసం నోరు మెదపడం లేదని ఆయన అన్నారు సిపిఎం బిజెపిపై చేసే పోరాటంలో కాంగ్రెస్ ముందుండి పోరాడాలని వారి పిలుపునిచ్చారు బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేసే న్యాయబద్ధమైన విషయాలు సహకరిస్తామని వారు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో మరియు దేశవ్యాప్తంగా పెరుగుతున్న బిజెపి ప్రమాదాన్ని ఎదిరించడంలో ప్రగతిశీల శక్తులు ఐక్యం కావాలని ఆయన అన్నారు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు కాలంలో టిఆర్ఎస్ పార్టీ పేదలకు చేసింది ఏమీ లేదని కనీసం ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలరాజు కల్లూరి మల్లేశం దోనూరు నర్సిరెడ్డి దాసరి పాండు మేక అశోక్ రెడ్డి జిల్లా కమిటీ మద్దెల.రాజయ్య మండల కార్యదర్శి సిరిపంగి స్వామి. జల్లెల పెంటయ్య బొడ్డుపల్లి వెంకటేష్ దయ్యాల నరసింహ మాయ కృష్ణ గంగదేవి సైదులు బొల్లు యాదగిరి ఎండి పాషా బండారు నరసింహ దూడ యాదిరెడ్డి గుంటూరు శ్రీనివాసచారి బోరు కృష్ణారెడ్డి మధ్య పురం రాజు, గుండు వెంకట నర్సు గడ్డం వెంకటేష్ అవర్ రామేశ్వరి రాచకొండ రాములమ్మ మండల కార్యదర్శిలు దూపటి వెంకటేష్ గాడి శ్రీనివాస్ బోరు అనిల్ వేముల బిక్షం మండల్ నాయకులు తుర్కపల్లి సురేందర్ కూర శ్రీనివాస్ శీర్త శ్రీశైలం రెడ్డి మెరుగు వెంకటేశం కబడ్డి సురేష్ గర్దాస్ నరసింహ కందాడ సత్తిరెడ్డి వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## టేకుర్తి ఆదర్శ పాఠశాల లో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

ఇల్లందకుంట మండలంలోని ఆదర్శ పాఠశాలలో “శిక్షా సప్తా హా”చివరి రోజు కార్యక్రమంలో భాగంగా ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం చే సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సీతంపేట వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ పాల్గొన్నారు.



# అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలపై ఆర్ జె డి కి ఫిర్యాదు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



నిబంధనలకు విరుద్ధంగా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా కాకతీయ హై స్కూల్ మరియు శ్రీ చైతన్య పాఠ్యప్రణాళిక పేరిట నిర్వహిస్తున్న పాఠశాల పై రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలోని బంద అంకుస్ వాడలో ఎలాంటి అనుమతులు లేకుండా రెండు పేర్లతో శ్రీ చైతన్య పాఠ్యప్రణాళిక కాకతీయ హై స్కూల్ పేరిట నిర్వహిస్తుంటే ఈ విషయమై జిల్లా విద్యాధికారికి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని దీనిపై జిల్లా విద్యాధికారి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఫణి ఫిర్యాదు చేయగా ఈ విషయాన్ని ఆర్జేడి దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని రెండు పేర్లతో కనీస మౌలిక వసతులు లేకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబంధనలను లెక్కచేయకుండా నిర్వహిస్తున్న పాఠశాల ను సీజ్ చేసేంతవరకు పోరాడుతామని తెలిపారు.

# డంపు యార్డు తొలగించాలని కమిషనర్ కు వినతి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆటోనగర్ సమీపంలో సర్వే నంబర్ 275,76,77,78 లో 2006 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 300 నిరుపేద కుటుంబాలకు నివేషణ స్థలం మంజూరు చేసి పట్టాలు ఇచ్చింది. ఈ స్థలాలలో కొంతమంది ఆర్థిక స్తోమత కలిగిన వారు నిర్మాణాలు చేపట్టారు. స్తోమత లేని వారు జమ్మికుంటలో కిరాయిలలో జీవనం కొనసాగిస్తున్నారు. కాగా, నిరుపేదలకు పంపిణీ చేసిన నివేషణ స్థలాలను ఆక్రమించి ఆ స్థలంలో డంపింగ్ యార్డ్ నిర్మించి చెత్తను పారబోస్తున్నారు. విషయం తెలుసుకున్న సదరు బాధితులు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన ఎవరూ పట్టించుకోకపోగా, బీదరింపులకు గురయ్యామని తెలిపారు. ఈవిషయమై తమకు న్యాయం చేయాలని మంగళవారం బాధితులు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ కు వినతిపత్రం సమర్పించారు.కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ ఈ విషయమై పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు వెల్లడించారు. తమకు ప్రభుత్వం కేటాయించిన స్థలమును డంపింగ్ యార్డుకు వాడుకుంటామని తెలిపారు. అయితే తమకు నిరుపేదలకు కేటాయించిన స్థలంలో తీసుకోబోమనీ చెప్పారు. ఈ సందర్భంగా నివేషణ స్థలాలు కోల్పోయిన పలువురు బాధితులు మాట్లాడుతూ 2006లో నిరుపేదలకు కేటాయించి ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది. నేడు మళ్లీ నిరుపేదల సంక్షేమం కోరే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చెప్పారు. కాబట్టి తమపై దయతలచి ఇక్కడినుండి డంపింగ్ యార్డ్ ను తక్షణమే తరలించాలి, మా నివేషణ స్థలాలు మాకు అప్పగించి న్యాయం చేయాలాన్నారు. లేనియెడల ఇక్కడే తాము టెంటు వేసుకొని నిరాహార దీక్షకు దిగుతామని అన్నారు. కార్యక్రమంలో షమీం, వడ్లకొండ వసంత, స్వరూప, సుమతి, కమల, సమత, మణెమ్మ ,అనంత, సరోజన, శారద సంతోష్ రమ విజయ, మల్లీశ్వరి ,శ్రీలత, రమ, సత్తెమ్మ సారయ్య రాజేందర్, పాపమ్మ, భద్రయ్య,నాగిశెట్టి వెంకటేశ్వర్లు, చిట్టి పెద్దలు, ఎస్ సమ్మయ్య, శంకర్, అనిల్, గూడపు రమా, రాజలక్ష్మి, కనకం సరోజన, మల్లీశ్వరి, చిట్యాల విజయలక్ష్మి, ఇల్లందుల శారద, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎం పీ పీ ఎస్ ప్రభుత్వ పాఠశాల నందు విజయవంతంగా తిది భోజన కార్యక్రమం





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో గల ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాల నందు తిధి భోజన కార్యక్రమం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరయ్య చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి కర్నాటి సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు( గ్రామీణ వైద్యులు) మేకల రమేష్ పాల్గొని పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ తిది భోజన కార్యక్రమంలో పిల్లలకు పండ్లు స్వీట్లు అత్తిపళ్ళు తోపాటు చక్కనైన భోజనం పెడుతున్న ప్రధానోపాధ్యాయులు ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామారావు గ్రామ పెద్దలు రమేష్ పిల్లల తల్లిదండ్రులు కుంపటి శివ కుంపటి చిట్టిబాబు మనీషా స్కూల్ మధ్యాహ్నం భోజనం కార్మికురాలు గవరాజు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీకాంత్

తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం గొల్లూరు గ్రామానికి చెందిన యువ నాయకుడు మంద ఆనంద్ కి తెలంగాణ హాసన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ... ప్రజల్లో ఎల్లప్పుడూ పోరాడుతూ ప్రజల పక్షాన ఉంటూ ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటూ.. పలు సేవ కార్యక్రమాలలో పాల్గొంటూ... ప్రజలందరికీ ఆదర్శంగా నిలుస్తున్నటువంటి మంద ఆనంద్ కి జన్మదిన శుభాకాంక్షలు



# కండక్టర్ ను అభినందించిన ప్రయాణికులు. బస్ డిపో సిబ్బంది



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మదిర నుండి హైదరాబాదుకు బయలుదేరిన 17 17 నెంబర్ గల ఎక్స్ప్రెస్ బస్ వయా సూర్యాపేట నుండి హైదరాబాద్ వెళ్తుండగా నార్కట్ పల్లి బస్టాండ్ లో పి లత అనే మహిళా ప్రయాణికరాలు హైదరాబాదులో గల దిల్ సుఖ్ నగర్ స్టేజీలో దిగిపోగా ఆ యొక్క బస్సు హైదరాబాద్ సిబిఎస్ బస్టాండ్ కి వెళ్లిన తర్వాత ఆ బస్సు లో విధులు నిర్వహిస్తున్న కండక్టర్ పత్తే పరుపు అనూష పర్సును గమనించి ఆ యొక్క పర్సును సిబిఎస్ బస్టాండ్ లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు చెప్పగా అట్టి పర్శలో ఆధార్ కార్డు 6750 మనీ ఉన్నట్టు గమనించి పి లత అనే ప్రయాణికురాలకు సమాచారం ఇవ్వగా వారు సిబిఎస్ బస్టాండ్ కి చేరుకున్న తర్వాత అక్కడ ఉన్న ఆర్టీసీ సిబ్బంది కంట్రోలర్ వారి సమక్షంలో కండక్టర్ పి అనూష చేతుల మీదగా ప్రయాణికురాలకు మనీ పర్స్ అందజేయడం జరిగింది కండక్టర్ అనూష నిజాయితీకి అక్కడ ఉన్న ప్రయాణికులు అందరూ అభినందనలు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, కార్మికులను పర్మినెంట్ చేయాలి



చేసేంతవరకు పోరాటాలు కొనసాగిస్తాం

మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ రంగారెడ్డి జిల్లా బ్యూరో /జూలై 30 (ప్రజా గొంతుక )

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈరోజు ఇంద్ర పార్క్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు పర్మినెంట్ చేసేంతవరకు కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు రాష్ట్రంలోని మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చూస్తున్నారు ముఖ్యమంత్రి పారిశుద్ధ్య కార్మికుల సమస్యల మీద అసెంబ్లీలో మాట్లాడి కనీస వేతనాలు అమలు చేస్తానని నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యాల పట్ల నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ సిబ్బందిని అడుగడుగున వివక్షతకు గురవుతున్నారని అన్నారు.పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికుల ఫేస్ స్కానర్ హాజరు పేరుతో కార్మికుల జీతాలకు కోతలు విధిస్తున్నారనీ విధులు నిర్వహించిన కూడా టెక్నికల్ సమస్యలతో కార్మికుల జీతాలు కట్ అవుతున్నాయని తీవ్రంగా మండిపడ్డారు. శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లకు అందరికీ జిహెచ్ఎంసి సంస్థ నుండి హాజరు తీసుకోవడానికి సెల్ ఫోన్లో ఇవ్వాలి నెట్ సౌకర్యం కల్పించాలి ఉన్నారు కార్మికుల విధి నిర్వహణలు మరణిస్తే 25 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు అనేకమైనటువంటి సమస్యలను పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లు మలేరియా డిపార్ట్మెంట్ కార్మికులు మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# టేకుర్తి ఆదర్శ పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్...!



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

వివిధ రకాల వంటకాలు ఒకరినొకరు షేర్ చేసుకున్న విద్యార్థులు.ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు, వనమహోత్సవ ఇన్చార్జి అన్వర్ పాషా ఆధ్వర్యంలో విద్యార్థులలో పోషక విలువలు పెంపొందించడం కోసం “శిక్ష సప్తాహ్ “లో భాగంగా “తిథి భోజనం” కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తెచ్చిన వివిధ వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే శ్రీధర్ బాబు, వనమహోత్సవ ఇంచార్జ్ అన్వర్ పాషా, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# భవిష్యత్ బీజేపీ పార్టీ దే ....



భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:

బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ జనగామ మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ హాజరయ్యారు.వారు మాట్లాడుతు ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎనిమిది ఎంపీ లను బీజేపీ గెలుచుకునందుకు వారు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం లో భవిష్యత్తు బీజేపీ దే అని కార్యకర్తలు బలమైన అంకిత భావంతో పని చేయాలని కోరారు.అనంతరం మహేష్ యాదవ్ మాట్లాడుతు అన్ని గ్రామాలకు సంబంధించిన బూత్ అధ్యక్షులతో బూత్ స్థాయి లో పార్టీ పరిస్థితిని వారు ఆరా తీశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం ఎలా కృషి చేయలో వారు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా కార్యదర్శి మార్క ఉపేందర్,నియోజకవర్గ కో కన్వీనర్ పిట్టల సత్యం మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు పై దశల వారీ పోరాటం ఉంటుందని హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో యువ మోర్చ జిల్లా అధ్యక్షులు జంగా నర్సింహా రెడ్డి,గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు బానోత్ రాంకోటి,మండల ప్రధాన కార్యదర్శిలు నామాల మహేందర్,బండ శ్రీనివాస్,ముక్క స్వామి,కొర్ర రాజు నాయక్,బీజ్జ రమేష్,సోషల్ మీడియా కన్వీనర్ ఉత్క%శీ% గణేష్ గౌడ్,వివిధ బూత్ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



మధిర మండలం మల్లారం గ్రామం రైతు వేదిక నందు రెండో విడత రైతు రుణమాఫీ నిధులు విడుదల కార్యక్రమం తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణం నుండి ప్రారంభిస్తుండగా ఆ కార్యక్రమంలో పాల్గొన్న మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు ఐలూరి సత్యనారాయణ రెడ్డి ఐలూరి జనార్ధన రెడ్డి కరివేద రాంబాబు గొల్లమందల శ్రీనివాసరావు ఎంపీటీసీ మందడపు రాణి గ్రామ శాఖ అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు మరియు వివిధ గ్రామలకు చెందిన రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులను , ముందస్తు అరెస్టులు

నిర్బంధాలు అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు . సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:




తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళుతున్న గ్రామపంచాయతీ కార్మికులను ,కార్మిక నాయకులను ముందస్తు గా జమ్మికుంట పోలీస్ లు స్టేషన్లో అరెస్టులు చేయడం సరికాదని, ఎన్నికల ముందు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయాలని, అనేక సంవత్సరాల తరబడి పని చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 అమలు చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్ అందరిని సహాయ కార్యదర్శిగా నియమించాలి, కార్మికులందరినీ, పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని, పిఎఫ్ ,ఈఎస్ఐ ,ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కార సాధనకై, ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు, దీనికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక వర్గం తరలి వెళ్తున్న సందర్భంలో, ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం, వల్ల సమస్య పరిష్కారం కాదని, ఏదైతే ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాల వద్దకు వచ్చి మా ప్రభుత్వం ఈ మీ సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి ఎన్నికల మేనిఫెస్టోలో కూడా చేప్పినట్లు వాటిని పరిష్కారం చేయాలని గత ఆరు నెలలుగా పంచాయతీరాజ్ మంత్రి అయినటువంటి సీతక్క, కమిషనర్ ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో గత్యంత పరిస్థితులలో రాష్ట్ర యూనియన్ పోరాటానికి పిలుపునిచ్చిందని, ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కారం చేయనట్లయితే మరో, సమ్మె ,పోరాటానికి కూడా పూనుకుంటామని ఈ సందర్భంగా అరెస్టు అయిన అనంతరం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిపి యూనియన్ మండల ఉపాధ్యక్షులు మ్యాక మల్లరాము , కారో బార్ మండల అధ్యక్షులు రాచాపల్లి స్వామి ,నాయకులు అంబాల సదానందం ,అప్పల ప్రవీణ్, లద్దునూరి కుమార్, గరిగంటి రవి, జైపాల్, పురుషోత్తం, అశోక్ ,రమేష్, రవి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విప్ బీ ర్ల ఐలయ్య ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు

## కానుకుంట్లా యాదగిరి

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)



ఆలేరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ను మర్యాద పూర్వకంగా కలసి వీఆర్ఏ సమస్య పెండింగ్ జీతాల కొరకు మాట్లాడడం జరిగింది కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కానుకుంట్ల యాదగిరి వీఆర్ఏల జిల్లా అధ్యక్షులు దాసరి వీరన్న కె మచ్చగిరి పి కుమారు డి పులేందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి రైతుకు రుణమాఫీ ఫలాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు:: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

రైతుల సౌకర్యార్థం రుణమాఫీ పై ఫిర్యాదుల పరిష్కారానికి 9 మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు.
ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.




ములుగు జులై 30: లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి , రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు.మంగళవారం రాష్ట్ర ముఖ్య మంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి, శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రివర్యులు, శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధి కారులతో కలిసి, రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు. రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండు విడుదల లో కలిపి మన జిల్లాలో మొత్తం 19 వేల 644 మంది రైతులకు 137 కోట్ల రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 12 వేల 906 రైతులలో దాదాపు 99 % మేర రుణాలు ఖాతాల్లో జామచేయడం జరిగింది. ఇప్పటి వరకు 11 కోట్లను రెన్యువల్ చేసి రైతుల ఖాతాలలో నిధులు జమ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ పేర్కొన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద మన జిల్లాలో ఉన్న 6738 రైతులకు 67 కోట్లపైగా నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వ యంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు.జిల్లాలోని 9 మండలాల రైతుల సౌకర్యార్థం రుణమాఫీ పై ఫిర్యాదుల పరిష్కారానికి మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని మండల లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ ను సంప్రదించి సమస్యలు నివృత్తి చేసుకోవా లని కలెక్టర్ కోరారు.అనంతరం రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్, డి సి ఓ సర్దార్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, పిఏస్ సీఏస్ సొసైటీ చైర్మెన్లు, సి ఈ ఓ లు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు రాజేందర్ గౌడ్, రైతులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అరెస్టు చేస్తారా

/గట్టు సుధాకర్ మండల అధ్యక్షులు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్జి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం ఇవ్వడానికి మంగళవారం ఉద్యమకారులు వెళుతున్న సమయంలో అనేకచోట్ల అరెస్టు చేయడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల్ అధ్యక్షులు గట్టు సుధాకర్ అన్నారు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఫోరం మండల ప్రదాన కార్యదర్శి ఎండి ఖలీల్, కార్యదర్శి చీమకండ్ల శ్రీను, బాబు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలి

సి వై పుల్లయ్య పిలుపు...
ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలుకై ఆగస్టు 1న తాసిల్దార్, 8న కలెక్టర్ కార్యాలయాలు, 21 న చలో అసెంబ్లీని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సివై పుల్లయ్య పిలుపునిచ్చారు. వైరాలో విక్రమ్ భవనంలో పార్టీ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం పాశం అప్పారావు అధ్యక్షత జరిగింది. ఈ సమావేశంలో సివైపుల్లయ్య హాజరై మాట్లాడుతూ, రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇల్లు,ఇళ్ల స్థలాలు తదితర అనేక సమస్యలు పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారని అన్నారు. తాము వృద్ధులవుతూ, తమ పిల్లలు పెరిగి పెద్దవాళ్లై, పెండ్లిల్లయి, వేరుపడి, ఇరుకుగా బతుకుతున్న పేద జీవులు వీటికోసం అలమటిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసిందని, ఆరు గ్యారంటీలు,ఇంకా ఎన్నో హామీలు మేనిఫెస్టోలో ఇచ్చిందని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు పూర్తి కావస్తుందని,ఇచ్చిన వాగ్దానాల అమలులో తాత్సారం కన్పి స్తుందని ఆయన అన్నారు. రైతాంగ రుణాలను రద్దు చేయాలని, కొత్త రుణాలు ఇవ్వాలని, పంటల బీమా పథకం జులై,ఆగస్టు నెలలోనే అమలు చేయాలని, వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందాలని, 20 ఎకరాల లోపు ఉన్న వారిని ఎంపిక చేసి పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కౌలు రైతుల గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని, ధరణి సమస్యల వెంటనే పరిష్కరించాలని, వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయల జీవన భృతిని వెంటనే అమలు చేయాలని, జీవన వేయానికి అనుగుణంగా పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు,ఇతర అసంఘటిత కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాలని స్కాలర్షిప్స్ ను ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించి, జాబు కాలండర్ విడుదల చేయాలని పోడు సాగుదారులందరికి పట్టాలను సాగు హక్కులను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి కే అర్జున్ రావు, పార్టీ వైరా మండల కార్యదర్శి ఎలదండి బాబు, డివిజన్ నాయకులు కే దర్గయ్య,గండికోట లక్ష్మణ్, కన్నెగంటి వెంకటి, గ్రేసమ్మ కన్నెగంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖైతాపురం గ్రామంలో కస్తూరి ఫౌండేషన్ సేవలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలంలోని ఖైతాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలో ఒకటవ తరగతి నుంచి నాలుగువ తరగతి చదివే విద్యార్థుల కోసం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు మహనీయుల చిత్రపటాలను ,అంగన్వాడీ కేంద్రాలోని పిల్లలకు ఆట వస్తువులు పంపిణీ చేసిన కస్తూరి ఫౌండేషన్ సభ్యులు బండిగారి శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ప్రతి ఒక్క నిరుపేద విద్యార్థికి అందాలనే లక్ష్యంతో కస్తూరి ఫౌండేషన్ తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో అనేక కార్యక్రమాలు చేపడుతూ వస్తుంది అని అన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని రాబోయే రోజుల్లో మంచి స్థాయికి వెళ్లాలని ,వారి తల్లిదండ్రులకు మరియు వారి ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు అదే మా కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు .ఇలాగే ఇంకా మరెన్నో కార్యక్రమాలు కస్తూరిఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసాటి ఉపేందర్ రెడ్డి, తగరం వెంకటేష్,పిల్లి శ్రీనివాస్,ముద్దం పర్వతాలు, గడ్డం శంకరయ్య,అనిల్, శ్రీకాంత్, ప్రవీణ్, రాకేష్, బాబు,సన్ని రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్టీసీ బస్ పాస్ లూ పంపిని




ప్రజాగొంతుక న్యూస్ జూలై 30, నాగారం.

మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నాగారం బిజెపి నాయకులు మామిడి జంగారెడ్డి, తడిసిన సూర్యశేఖర్ రెడ్డి, పోతం షెట్టి, వెంకటేశ్వర్ రావు,(పివిఆర్), కర్ర వెంకటేశ్వర్ పటేల్, జూపల్లి నరేష్, మలిరెడ్డి సతీష్ రెడ్డి, గంగ్ర కములాకర్, వల్లాల శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, వాసిరెడ్డి, నాగమల్లేశ్వర్ వీరి ఆధ్వర్యంలో 400 మంది విద్యార్థులకు ఆర్టీసీ బస్ పాస్ లూ పంపిని చేయడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం మున్సిపల్ చెర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు బుద్ధవరం వేణుగోపాల్, కౌన్సిలర్ బీజ్జ శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకుడు అక్కలా సురేష్, వినయ్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ రమేశ్ శ్రీకాంత్, వెంకటచారి, రమణచారి, సురేందర్ గౌడ, ఆర్టీసీ సిబ్బంది, చేనిగచర్ల డిపో మేనేజర్ కె కవిత, డి వెంకటేష్ ఎన్ఎల్ రామరాజు, బి చక్రపాణి స్కూల్ ఇంచార్జ్, హెచ్ఎం వనజరామి రెడ్డి, పిఈటి పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన స్నేహితుని కుటుంబానికి చిన్ననాటి స్నేహితుల చేయూత

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



ఇల్లంతకుంట మండలం మల్యాల గ్రామానికి చెందిన ఇనుగాల రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది అతనికి ఒక పాప ఉంది అయితే రామస్వామి తో చిన్నప్పుడు చదువుకున్న స్నేహితులు అందరు కలిసి మానవతా దృక్పథంతో రామస్వామి కూతురికి 50000 రూపాయలు జామచేసి పోస్ట్ ఆఫీస్ లో ఫిక్సడ్ డిపాజిట్ చేసి మానవత్వం చాటుకున్నారు ఈ యొక్క విరాళన్ని మేకల రవి ఆధ్వర్యంలో ఉమేష్ స్వప్న అరుణ హరీష్ నవీన్ సతీష్ రత్నాకర్ అశోక్ రాజు ప్రారశురాం రాజేందర్ తదితరులు కలిసి అందించారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని ఆముదాల గడ్డ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన మొండి సాయిలు అమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోలసని భీంరెడ్డి వెంటనే స్పందించి ఆ నిరుపేద కుటుంబానికి 5000 వేలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా మృతురాలి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ నుండి అన్నివేళలా మీ కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యం చెప్పి ఓదార్చడంతో పాటు మన స్థానిక పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చెలిమిళ్ల ఆనందం,మిద్దె భీమయ్య,దొమ్మరి రాములు,కుటుంబ సభ్యులు ఉన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఉద్యోగికి ఘనంగా సన్మానం

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ క్యాషియర్ గా పని చేసిన రమేష్ ప్రమోషన్ పై వెళుతున్న సందర్భంగా ఆయనకు బ్యాంక్ మేనేజర్ సత్తిష్, ఫీల్డ్ ఆఫీసర్ సురేష్ టీజీబీ సిఎస్పి నిర్వాహకులు,మోత్కూర్ వెంకటేష్ ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది మీనా,వినోద్,రాఘవేంద్ర చారి, తదితరులు పాల్గొనడం జరిగింది.



# తెలంగాణ సంస్కృతి చాలా గొప్పది : గవర్నర్ రాధాకృష్ణన్

గవర్నర్ శ్రీ రాధాకృష్ణన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి వీడ్కోలు పలికిన జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పగుడాకులు బాలస్వామి

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



గవర్నర్ శ్రీ రాధాకృష్ణన్ గారిని చివరి రోజు సోమవారం రాత్రి కలిసి వీడ్కోలు పలికినట్లు జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పగుడాకులు బాలస్వామి పేర్కొన్నారు. మాజీ గవర్నర్ సౌందర రాజన్ రాజీనామా చేయడంతో ఇంచార్జి గవర్నర్ గా ఉన్న శ్రీ రాధాకృష్ణన్, దాదాపు ఐదు నెలలుగా తెలంగాణ రాష్ట్రానికి అందించిన సేవలను బాలస్వామి గుర్తు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు చాలా మంచివారని, ఇక్కడి సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని కొనియాడారు. ఇక్కడ జరుగుతున్న బోనాల మాదిరిగానే తమ సొంత రాష్ట్రం తమిళనాడులో కూడా ఉత్సవాలు జరుగుతాయని బోనాలను గుర్తు చేశారు. జార?ండ్, తెలంగాణ, పాండిచ్చేరి రాష్ట్రాల ఆచార వ్యవహారాలు ఆకట్టుకున్నాయని చెప్పారు. దేశానికే ఆర్థిక రాజధాని అయిన ముంబాయి కేంద్రంగా మహారాష్ట్రకు సేవ చేసే అవకాశం కూడా లభించడం అదృష్టంగా భావిస్తానన్నారు. గతంలో జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నేతలు అందించిన డైరీ ఇంకా తన వద్ద భద్రంగా ఉందని రాధాకృష్ణన్, చెప్పడం గొప్ప అనుభూతిని కలిగించిందని బాలస్వామి అన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ కార్యదర్శి శ్రీ బుర్ర వెంకటేశం, ఏడీసీ గార్లతో కలిసి గవర్నర్ గారికి చిరు సత్కారం చేసి, పుస్తకం అందజేసినట్లు పేర్కొన్నారు.

# అన్నా అని పిలిస్తే చాలు... నేనున్నా అంటూ వచ్చే వ్యక్తి కాడమోని ప్రభాకర్

పార్టీ కష్టకాలంలో ముందుకు కొనసాగిస్తున్న ప్రభాకర్ అన్న నిజమైన నాయకుడు కాడమోని ప్రభాకర్

పదవిలో ఉన్న లేకపోయినా ప్రజల్లో ఉన్న వ్యక్తి కాడమోనీ ప్రభాకర్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం



ఒక మనిషిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలంటే....ఆపదలో ఉన్నోళ్లను అన్నా అని పిలిస్తే పలికే వ్యక్తి కాడమోని. ప్రభాకర్ మీరు అందించినటువంటి సేవలు ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారుఒక మనిషికి సక్సెస్ కావాలంటే దాని వెనకాల చాలా శ్రమ ఉంటుందిఅలాగే మనం ముందుకు వెళుతున్న కొద్దీ మనల్ని తొక్కి పడేయాలని చూసే రకం ఈరోజుల్లోచరిత్రలో మిగిలిపోయేంత సక్సెస్ కావాలంటే.... ప్రయత్నం కాదు యుద్ధం అని గుర్తుంచుకోవాలి అది నీ ఒక్కడికే సాధ్యం అని నిరూపించారు మన ముందు ఎన్నో మాటలు పొగుడుతూ మాట్లాడతారు.... మనిషి పక్కకు దాటామో... వాడి నోట్లో నుంచి అన్ని బూతు మాటలు అలాంటి వాళ్ళని అస్సలు పట్టించుకోనవసరం లేదు ఇలాంటి టైంలో పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ .. పార్టీకి వెన్నంటూ నడుస్తూ కొనసాగిస్తూ ముందుకు సాగిస్తున్నటువంటి నాయకులు మీరు అది మీ ఒక్కరికే సాధ్యంనేను సైతం అంటూ పార్టీ కోసం పేపరే చదువుతున్నావు పెన్నుతోనే రాస్తున్నావో తెలియదు కానీ నీ ఒక్కడి రాత వల్ల పదిమంది వార్తలు రాయడం జరుగుతుంది అన్నా అంటే చాలు పిలిస్తే పలికే వ్యక్తి అన్న ఆపదలో ఉన్న అంటే చాలు ఎక్కడికైనా వచ్చే నాయకుడు మీరు మీలాంటి మంచి మనసున్న నాయకుడికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాము ???? నీకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటూ... ఎన్ని ఆటంకాలు వచ్చినప్పటికీ కూడా నీ యుద్ధం మాత్రం ఆగదు నీ వీరాభిమాని

## శ్రామికునికి చేయూత



జీతం రాలేక ప్రాథమిక పాఠశాలలో గత కొన్ని నెలలుగా అటెండర్ గా పనిచేసే వ్యక్తికి ప్రతి నెల 2000 వేలు అందిస్తామానవత్వం చాట్టుకొన్న మానవతమూర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లేపల్లి రాజన్న

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పిరంపల్లి ప్రాథమిక పాఠశాలలో గతకొన్ని నెలల నుంచి అటెండర్ గా పనిచేసే వ్యక్తికి ప్రభుత్వం ఇంతవరకు జీతం అందించడం లేదని గ్రామ నాయకులు తెలిపారు. ఈ విషయం తెలుసుకొని మానవత్వం చాట్టుకొన్న మానవతమూర్తి ప్రభుత్వం నుంచి జీతం వచ్చే వరకు ఆ శ్రామికునికి తన వంతు ఆర్థిక సాయం నెలకు 2000 రూపాయలు ఇస్తానని పిరంపల్లి ప్రాథమిక పాఠశాల తల్లిదండ్రుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లేపల్లి రాజన్న 2000 రూపాయల గౌరవ వేతనం ఇస్తారని ఒప్పుకోవడం జరిగింది.ఈ విషయం పట్ల సేవా భావం చాట్టుకొన్న వ్యక్తికి గ్రామ పెద్దలు, యువజన సంఘాల ముఖ్య నాయకులు కల్లేపల్లి రాజన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పథంతో ముందుకు రావాలని పలువురు అన్నారు.

## జగిత్యాల జర్నలిస్టులు అంబేడ్కర్ విగ్రహానికి వినతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్



ముడు దశాబ్దాలుగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని, సమస్యలు పరిష్కరించేందుకు పాలకులు చొరవ చూపేలా వారికి ఆలోచన కలిగించాలని కోరుతూ జగిత్యాల జర్నలిస్టులు డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.నిత్యం ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరవేసేలా కృషి చేస్తూ, ప్రజల పక్షాన గొంతుక నిలుస్తున్నజర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

## ఎస్సై కృష్ణయ్య ను మర్యాద పూర్వకంగా కలిసిన గుండె

## గాని ఐలయ్య గౌడ్




ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూర్ మండల కేంద్రంలో నూతన ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసిన రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన ఎస్సై కృష్ణయ్యను రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుండెగాని అయిలయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ శాలివాహన సంఘం అధ్యక్షులు ఎలగందుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మండల సమీక్ష



గోపాల్ పేట:- మండల కేంద్రంలో గోపాల్ పేట మరియు రేవల్లి ఉమ్మడి మండలాలకు సంబధించిన పంచాయితీ కార్యదర్శులు క్షేత్ర సహాయకులు సాంకేతిక సహాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు జెడ్పీ సీఈవో మాట్లాడుతూ సరాసరి వేతనం సరాసరి పని దినాలు ఇవ్వాలని సూచించారు వన మహెూత్సవం పనుల పురోగతి పై మాట్లాడుతూ వందకు వందశాతం టార్గెట్ పూర్తి చేయాలని అన్నారు ఇప్పటికీ 78 శాతం పూర్తి చేసి 6,300 మొక్కలు నటినట్టు తెలిపారు మిషన్ భగీరథ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి మంచినీరు అందులో చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ యాదయ్య, అడిషనల్ డి ఆర్ డి ఓ నాగేంద్రం, స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీబాయి, ఎంపీడీవో శంకర్, ఏపీవో నరేందర్ పాల్గొనడం పాల్గొన్నారు

## మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా ఫలహారం బండ్ల ఊరేగింపు.. పాల్గొన్న శ్రీరాములు అందెల



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 30 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ డివిజన్లోలో ఆషాడమాస బోనాల సందర్భంగా ఫలహార బండ్ల ఊరేగింపులో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నమని తెలియజేశారు, అలాగే అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు రాఘవేంద్ర ముదిరాజ్, తుమ్మల రమేష్, రఘువీర్, ప్రదీప్, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కుటుంబ సభ్యుల ఓట్లన్ని ఒకే వార్డులో ఉండాలి

## తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ఒకే కుటుంబంలోని ఓట్లన్ని ఒకే కాలనీలోని ఇంటి నెంబర్ క్రమ సంఖ్య ఆధారంగా ఒకే వార్డులో ఓట్లు ఉండేలా చర్యలు తీసుకోని ఓట్లర జాబితా సవరణ చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంగళవారం సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ లతకు తెలంగాణ యువజన సంఘము ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు మాట్లాడుతూ గత స్థానిక ఎన్నికల సందర్భంగా ఒకే కుటుంబంలోని ఓటర్ల ఓట్లు, ఒకే వార్డ్ లలో ఉండకుండా వేరొక వార్డులకు జంప్ అయి ఓటర్ల లిస్ట్ విడుదల చేసి ఎన్నికలు నిర్వహించారని అన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీలో గల ఒక కుటుంబ ఓట్లు ఒకే వార్డ్ లలో క్రమసంఖ్యలో వచ్చేల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ ఓటర్ల లిస్ట్ ప్రకారమే ఎన్నికలు జరగడం వలన సర్పంచ్ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల గుర్తులు కాకుండా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసే స్వతంత్ర గుర్తులను, వివిధ వార్డ్ లలో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారానికి ఇబ్బందులు తలెత్తున్నాయని పేర్కొన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత ఆయా వార్డ్ సమస్యల పరిష్కారం కోసం ఏ ఒక్క వార్డ్ సభ్యులు బాధ్యత తీసుకోకపోవడం వలన, గ్రామ పంచాయతీ పరిధిలోని వార్డులో సమస్యల పరిష్కారం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు ఉందన్నారు. రానున్న సర్పంచ్ ఎన్నికల సందర్భంగా విడుదల చేయనున్న ఓట్లర్ల జాబితాలో ఒకే కుటుంబలోని ఓట్లు ఒకే వార్డ్ లో, ఒకే ఇంటి నెంబర్ వరుస గల కాలనీ ఓట్లు ఒకే వార్డ్ లో వచ్చేలా చర్యలు తీసుకోని ఓట్లర్ల జాబితా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా వివిధ వార్డ్ లలో పోటీ చేసే అభ్యర్థుల ప్రచారం సులభం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘం నాయకులు ఏనిగ సంతోష్ రెడ్డి, దరావత్ వెంకటేష్ నాయక్, భాషిపంగు సునిల్, చెరుకు నగేష్, మధుసూదన్, స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి:



బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ అన్నారు. ఆగస్టు 6 ,7 న హాలో బీసీ చలో చలో ఢిల్లీ గోడ పత్రికను విద్యానగర్ బీసీ సంఘం కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా బీసీలకు రాజ్యాధికారం లేకపోవడం చాలా దురదృష్టకరంమని, దేశ ప్రధాని బిసి ఉండి కూడా బీసీలకు సరైన న్యాయం జరగకపోవడం చాలా బాధాకరం అదేవిధంగా కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్ కల్పించాలని, బీసీలకు వ్యతిరేకంగా తీసుకొచ్చినటువంటి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ రద్దు చేసి, ప్రస్తుతం జరుగుతున్నటువంటి పార్లమెంటు సమావేశాలలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించాలి , జన గణనలో కులగనన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ఓబీసీ ప్రజాప్రతినిధులు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు ,రాజ్యసభ సభ్యులు, సామాజిక , ఉద్యమకారులు పెద్ద ఎత్తున జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు బోలి శెట్టి వీరబాబు , బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు మహేష్ చారి , బీసీ విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ బయ్య రాజేష్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు పరాల సాయి, లింగంపల్లి మధుకర్, బీసీ యువజన సంఘం నాయకుడు పోతరాజు నవీన్, సాగార్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# గంజాయి పట్టివేత



ఇద్దరు పై కేసు నమోదు
తరిగొప్పుల, జూలై 30, ప్రజా గొంతుక న్యూస్

నిషేధిత గంజాయిని విక్రయించేందుకు ద్విచక్ర వాహనంపై తరిగొప్పులకు వస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 1.5 కిలోల సరుకును స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ రాజా మహేంద్ర నాయక్ తెలిపారు. జనగామ జిల్లా తరిగొప్పుల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో మంగళవారం ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఏన్యా నాయక్ తండా వద్ద ఎస్ఐ శ్వేతా మరియు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వీరాల గడ్డ తండా భీమ్ దేవరపల్లి మండలం హనుమకొండ జిల్లాకు చెందిన భూక్యా రమేష్ (24) తరిగొప్పుల గ్రామానికి చెందిన మహమ్మద్ జలీల్ (26) కు భూక్య రమేష్ అనే వ్యక్తి కరీంనగర్ నుంచి గంజాయిని తీసుకువచ్చి జలీల్ అనే వ్యక్తి 1కిలో 565 గ్రాముల గంజాయిని తరలిస్తుండగా పట్టుపడ్డారు. గంజాయి విలువ సుమారు 40,000 రూపాయలు ఉంటుందని వారు తెలిపారు. ఇట్టి గంజాయిని జలీల్ అనే వ్యక్తి తరిగొప్పుల పరిసర ప్రాంతాలలో యువతకు అధిక ధరలకు విక్రయిస్తూ డబ్బు సంపాదిస్తున్నాడు. వీరి వద్ద నుండి రెండు బైకులను స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు డిసిపి తెలిపారు. మండలంలో ఎవరైనా గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే స్థానిక ఎస్ఐకి లేదా 100 డయల్ చేసి సమాచారాన్ని అందించాలని కోరారు. ఈ కేసును చేదించిన తరిగోపుల ఎస్సై శ్వేత ను, వారి సిబ్బందిని డిసిపి, ఏసీపీ, సీఐ అభినందించారు ఈ కార్యక్రమంలో ఏసీపి పార్థసారథి నర్మెట్ట సిఐ సాయి రమణ ఎస్సై శ్వేత పోలీస్ లు సిబ్బంది పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవంపై అవగాహన సదస్సు



మనోహరాబాద్ 30జూలై(ప్రజా గొంతుక)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం పాలాట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవంను నిర్వహించారు.గ్రామంలో ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎస్ఐ సుభాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి నెల 30న పౌర హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామని,ఈ కార్యక్రమం ద్వారా పౌరులు సమాజంలో వారికున్న హెచ్చుతగ్గులను,అసమానతలను తొలగించుకోవడానికి వీలవుతుందన్నారు.అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామాల్లో ఎక్కడైనా పౌరహక్కులకు భంగం వాటిల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామంలోని ప్రతి పౌరుడూ సమానత్వంతో మెలగాలన్నారు.కుల,మత,వర్గ విభేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు స్నేహభావంతో కలిసిమెలిసి జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్,హాస్టల్ వార్డెన్ జనార్ధన్,తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధవంతమైన విద్యాబోధన అందించాలి



మనోహరాబాద్ 30జూలై(ప్రజా గొంతుక)

పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన సమర్థవంతమైన విద్యాబోధన అందించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నర్సింగం అన్నారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నర్సింగం కాంప్లెక్స్ పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి,కొండాపూర్,కాళ్లకల్ లోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం సందర్శించారు.తరగతులలోకి వెళ్లి విద్యార్థుల స్థాయిని పరిశీలించినారు.వారిని పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.విద్యార్థుల శుభ్రత,విద్యాభివృద్ధికై వారి తల్లిదండ్రులలో మాట్లాడాలని ఉపాధ్యాయులను కోరారు.విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని,హాజరు శాతం తగ్గకుండా చూసుకోవాలని పలు సూచనలు అందించారు.

## బీజేపీ పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా అయితరాజు నాగరాజు



ప్రజగోంతుక న్యూస్ గుర్రంపోడు

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నల్లగొండ జిల్లా కార్యదర్శిగా నాగార్జునసాగర్ నియోజకవర్గ%శీ% గుర్రంపూడ్ మండలం కొప్పోలు గ్రామనికి చెందిన అయితరాజు నాగరాజు ని నియమిస్తు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందించడం జరిగింది ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి గారికి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంకణాల నివేదిత రెడ్డి గారికి శ్రీధర్ రెడ్డి గారికి ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు కొండ భవాని ప్రసాద్ గారికి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరుకొండ హరి గారికి ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చందేశ్వర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు

# ఉద్యమకారులపై రాళ్ళు రువ్విన వ్యక్తి కౌశిక్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



మానుకోటలో ఉద్యమ కారులపై రాళ్ళు రువ్విన వ్యక్తి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి అన్నారు. మంగళవారం జమ్మికుంట లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడిన వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పదవులను సైతం లెక్క చేయకుండా రాష్ట్ర సాధన ధ్యేయంగా పని చేసిన వ్యక్తి అని కొనియాడారు. కళ్ళల్లో పెప్పర్ స్ప్రే కొట్టిన కూడా ఏ మాత్రం వెనుకడుగు వేయలేదన్నారు. ఆలాంటి వ్యక్తిత్వం ఉన్న మంత్రిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందన్నారు. మంత్రిపై లేని పోని విమర్శలు చేసి మీడియాలో హైలెట్ కావాలని కౌశిక్ రెడ్డి చూస్తున్నాడన్నారు. దళిత మహిళ మంత్రి అని చూడకుండా నిండు అసెంబ్లీలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం బాధాకరం అన్నారు. ఇలాంటి వ్యక్తులను అసెంబ్లీ నుండి బహిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో మహిళ గవర్నర్ అని కూడా చూడకుండా చెప్పరాని పదజాలంతో దూషించాడని గుర్తు చేశారు. ఒక ఎమ్మెల్యే లాగా హుందాగా వ్యవహరించకుండా వీధి రౌడిలా మాట్లాడటం చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని, అయిన అతడి వ్యవహార శైలిలో మాత్రం మార్పు రావడం లేదన్నారు.

# ఇంట్లో దొంగలు పడ్డారు... నగలు,నగదు చోరీ..

మనోహరాబాద్ 30జూలై(ప్రజా గొంతుక)



ఇంట్లో దొంగలు పడి నగలు,కొంత నగదు ఎత్తుకేల్లిన సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన బోల్లబోయిన శేఖర్,అతని కుటుంబ సభ్యులు సోమవారం ఉదయం పని నిమిత్తం బయటకు వెళ్ళిపోయారు.ఎవ్వరు లేకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి మూడు తులాల బంగారపు రెండు గొలుసులు,కొంత నగదు ఎత్తుకెళ్ళారు.శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.మండల పరిధిలోని గ్రామాలలో ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు తిరుగుతున్నట్లయితే పోలీస్ వారికి సమాచారం అందించాలని వారు కోరారు.

## ముందస్తు అరెస్ట్ బాధాకరం

మనోహరాబాద్ 30జూలై(ప్రజా గొంతుక)



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళు న్న తనను అరెస్ట్ చేయడం చాలా బాధాకరమని మెదక్ జిల్లా గ్రామ పంచాయతీ కార్మిక సంఘం కార్యదర్శి ఆసిఫ్ అన్నారు.గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయు చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళు న్న ఆసిఫ్ ను మంగళవారం తెల్లవారుజామున మనోహరాబాద్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్ట్ లతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు.కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే మున్ముందు ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని వారన్నారు.

## బదిలీపై వెళ్తున్న బీట్ అధికారికి ఆత్మీయ సత్కారం



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

మేడిపల్లి మండలం గోవిందారం అటవీ సెక్షన్ బీట్ అధికారిగా గత దశాబ్ద కాలంగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న అటవీ శాఖ అధికారి గాండ్ల మధుసూదన్ కు ఆత్మీయ సత్కారం చేసారు.మండలంలోని రాజలింగంపేట గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో మధుసూదన్ ను ఘనంగా సత్కరించారు.అడవి సంపదను కాపాడడంలో మధుసూధన్ చేసిన కృషిని పలువురు కొనియాడారు.తన దశాబ్దకాలం విధులకు సహకరించిన ప్రజాప్రతినిధులకు,అధికారులకు,ప్రజలకు మధుసూదన్ ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మెన్ హరిచరణ్ రావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి,మాజీ ఎంపిటిసిలు వులిసె శ్రీనివాస్,బాల్సాని రవి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ సురేందర్ రావు,మాజీ సర్పంచ్ గాజోజి చారి, మాజీ ఉపసర్పంచ్ బండపెల్లి గంగరాజం, సీనియర్ పాత్రికేయులు గజం శంకర్,లైన్ ఇన్స్పెక్టర్ తెడ్డు గంగారాం,పల్లికొండ స్వామి, కాంగ్రెస్ నాయకులు బండారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# వృత్తి పట్ల బాధ్యత అంకిత భావం

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) జూలై 30/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (రామవరం) వృత్తి పట్ల బాధ్యత అంకిత భావం ఉన్నతాధికారుల పట్ల విధేయత కలిగి ఉన్నటువంటి ఉద్యోగులు ఏ ప్రదేశంలో విధులు నిర్వహించిన సంతృప్తికరమైన జీవితం గడుపుతారని రామవరం రేంజ్ ఫారెస్ట్ డిఆర్ఓ రామకృష్ణ అన్నారు. రామవరం రేంజ్ ఎఫ్ ఆర్ ఓ గా ఆరు సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన జి .ఉమా బదిలీపై తల్లాడకు వెళ్తున్న సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని తాము ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకురావాలని ఆమె సూచించారు. కాలానుగుణంగా ఎన్నో మార్పులు సమాజంలో వస్తున్నాయని సమయాన్ని సందర్భాన్ని బట్టి విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. తన విధి నిర్వహణలో తనకు సహకరించినటువంటి సిబ్బందికి, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే రేంజ్ కార్యాలయంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి రామకృష్ణ సెక్షన్ ఆఫీసర్ మస్తాన్ రాజు డి బాలాజీ బీట్ ఆఫీసర్ అక్రమ్ తదితరులను కూడా అనంతరం సిబ్బంది శాలువతో సత్కరించారు సన్మానించారు.... ఈ కార్యక్రమంలో ఎం ప్రసాద్, శ్రావణ్, మోహన్, సుమన్, రాము, సాగర్, మౌనిక ,అరుణ, లక్పతి తదితరులు ఉన్నారు.



## ఘనంగా రెండవ విడత రుణమాఫీ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

**కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో తాను ఇచ్చిన మాట ప్రకారం 1,50,000 రుణమాఫీని రైతులకు సంతోషకరమైన వాగ్దానం నెరవేర్చడం జరిగింది. దోమ మండలం రైతు వేదికల ప్రాంగణంలో రైతులతో కలిసి మరియు,ప్రభుత్వ అధికారులతో మరియు మండల స్థాయి కాంగ్రెస్ పార్టీనాయకులతో వీక్షించడం జరిగింది టపాసులతో రైతులు రైతు వేదిక ముందు సంతోషం వ్యక్తం చేశారు.**

# ముదిరాజుల ను బీసీ,డి నుండి బీసీఎలో చేర్చాలి

**ప్రజాగొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు గంగరబోయిన ఉప్పలయ్య,మచ్చ పారిశ్రమ శాఖ, సహకార సంఘం జిల్లా డైరెక్టర్, వద్ది వెంకటయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద, తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు,

అనంతరంవారుమాట్లాడుతూ,ముదిరాజులు బీసీ, డి,నుండి బీసీఎలో కలపాలని, అలాగే 2009 లో ఇచ్చిన జీవో ప్రకారం, ఏ లోకి మార్చాలని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అభయహస్తం లో ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని, గౌడ సంఘాలకు ఇచ్చినట్టుగా ముదిరాజ్ సంఘాన్ని కూడా 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ కల్పించాలని,ముదిరాజులకు వెయ్యి కోట్ల ప్యాకేజి, మత్స్య సొసైటీ లకు నగదు బదిలీ చేయాలని,తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలి, అన్నారు,ఈ కార్యక్రమం లో మండల యూత్ అధ్యక్షులు నీల రమేష్, గోపాల్ నగర్ మాజీ ఉప సర్పంచ్ ఎల్లయ్య,పేరబోయిన పరశురాములు, కుల సంఘం పెద్దలు, పిట్టల నర్సింలు, గంగర బోయినదుర్గయ్య , రమేష్ ,మల్లయ్య, గంగాపురం నరసింహులు, అరకుల శీను, నీల పాపయ్య, నాగరాజు,మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జనగామకాంగ్రెస్‌పార్టీఆధ్వర్యంలో జంగిటి విద్యానాథ్ జన్మదిన వేడుకలు

**ప్రజా గొంతుక /జనగామ**

జనగామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జంగిటి విద్యానాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించి ,కేకు కట్ చేపించారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిపిసిసి మెంబర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి ,టౌన్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి ,జనగామ జిల్లా , ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి, జనగామ జిల్లా ఇన్చార్జ్ శ్రీనన్న, బచ్చన్నపేట పార్టీ అధ్యక్షులు బాల్రెడ్డి , నర్మెట మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మూడో వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, జిల్లా కార్యదర్శి గొలుసుల దుర్గేష్, ఎద్దు హరీష్ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.



# ఘనంగా జంగిటి విద్యనాథ్ జన్మదిన వేడుకలు

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా సేవకుడు, ప్రజలను ఆపదలో ఆదుకునే వ్యక్తి జంగిటి విద్యనాథ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అభిమానులు కార్యకర్తలు నాయకుల ఆధ్వర్యంలో టపాసులు పేల్చి ,కేకులు కట్ చేసి, పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. సుమారు రెండు వందల మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, మార్కెట్ చైర్మన్ శ్వేతా వెంకట్ చారి, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మాసాపేట రవీందర్ రెడ్డి, బాలకిషన్ గౌడ్, ఎండి మసూద్, చెరుకురి శ్రీనివాస్ జంగిటి నరేష్, జ్యోతి భాస్కర్ ,గంగం బుచ్చిరెడ్డి , మట్టి బాలరాజు, గుర్రపు బాలరాజు, దిడిగా రమేష్ ఎద్దు హరీష్, గంగారబోయిన మహేందర్, చింతల కర్ణాకర్, పర్వతం యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల సంతోష్ రెడ్డి, ఆకిరెడ్డి శ్రీధర్, దాసరి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు













